# వెలిగిద్దాం! వెలిగిద్దాం!

*వడ్డెపల్లి కృష్ణ (Vaddepalli Krishna)*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

వెలిగిద్దాం! వెలిగిద్దాం!

వేన వేల దీపాలను

తొలగిద్దాం! తొలగిద్దాం!

తిమిరాసుర రూపాలను

మట్టి దీపమునేకాదు

మానవునీ వెలిగిద్దాం!

ఇరుల మాత్రమేకాదు

ఇడుమలనూ తొలగిద్దాం!

వెలిగిద్దాం! వెలిగిద్దాం!

తొలగిద్దాం! తొలగిద్దాం!

అందంగా మందంగా
అన్ని దిశల వెలిగిద్దాం!

కన్నుల పండువుగా యిల

వెన్నెలనే కలిగిద్దాం!

అసురత్వపు ముంగిలిలో

అనురాగం ఒలికిద్దాం!

రాతిగుండెలో సైతం

రాగాలను పలికిద్దాం!

చిచ్చుమరచి అంతకలసి

చిచ్చుబుడ్లు కాలుద్దాం!

మసియంటని పలుమమతా

మతాబులను పేలుద్దాం!

భువినే సుందరమగు ఆ

దివిగా యిక భావిద్దాం!

దీపావళినాడైనా
దివ్యంగా జీవిద్దాం!

Post your comments on this article